GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 సంచిక : 345 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ మంగళవారం 24-06-2025 పేజీలు : 4

## శ్రీశైలంలో బాంబులు, బుల్లెట్ల కలకలం

- విచారణ చేస్తున్న పోలీసులు

**టీ మీడియా, జూన్ 23, శ్రీశైలం:**



శ్రీశైలంలో బుల్లెట్లు లభ్యమవడం కలకలం రేపింది. వాసవీ సత్రం ఎదురుగా ఉన్న డివైడర్‌పై వీటిని గుర్తించారు. సత్రం ముందునుంచి వెళ్తున్న కొందరు స్థానికులు డివైడర్ వద్ద ఉన్న సంచిని గమనించారు. అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శ్రీశైలం పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది సంచిని తనిఖీ చేసి అందులో బుల్లెట్లు ఉన్నట్లు నిర్ధారించారు. సంచిలో 9 పెద్దవి, 4 చిన్న బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో 4 బాంబులను కూడా గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంచిలో బుల్లెట్లు ఎవరు వదిలి వెళ్లి ఉంటారనే కోణంలో శ్రీశైలం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శ్రీశైల క్షేత్రంలో దేవస్థానానికి చెందిన సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# బనకచర్లపై మంత్రుల కమిటీ

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినెట్ మినిట్స్

- తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**టి మీడియా, జూన్ 23,హైదరాబాద్ బ్యూరో :**



: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశంకొనసాగింది. సుదీర్ఘంగా మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ కు క్యాబినెట్ మినిట్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ వారంలో కమిషన్ కు సమాచారం ఇవ్వనుంది ప్రభుత్వం. ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ పై మంత్రుల కమిటీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పోర్ట్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నుండి రైతు భరోసా విజయోత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

**బనకచర్ల పైనే ప్రధాన చర్చ**

బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై ప్రధానంగా ఈరోజు సుదీర్ఘంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెలంగాణ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు నష్టం జరుగుతుందని తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్? శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా దిల్లీకి వెళ్లి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కలిసి పూర్తి వివరాలను తెలిపారు. మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ నెల 16 న సీఎం రేవంత్ చెప్పిన మాట ప్రకారం రైతు భరోసా అమలు చేశామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రుణమాఫీ రేపటితో అమలు చేస్తున్నట్లు వెల్లడిచారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. రేపు రైతు భరోసా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. రైతులతో విజయోత్సవ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో పండుగలా నిర్వహిస్తామన్నారు. అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. నవంబర్ 9 వరకు ఏర్పాటు చేయాలని

మిగతా 4లో...

## రైతు నేస్తం సభకు సిద్ధమైన సర్కార్

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా, జూన్ 23 ,హైదరాబాద్ బ్యూరో:**



కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. రైతుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు, వారి సంతోషాన్ని పంచుకునేందుకు ఈ సభను "రైతు నేస్తం వేదిక"గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. మరోవైపు, గతంలో కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచారన్నారు. అదే దారిలో ప్రస్తుతం తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ వర్తించిందని మంత్రి తెలిపారు. సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## పంచాయతీ ఎన్నికలపై తీర్పు రిజర్వ్

- ఏడాదిన్నరగా ఏం చేస్తున్నారని హైకోర్టు సీరియస్
- ఎన్నికల నిర్వహణకు నెల గడువు కోరిన ప్రభుత్వం

**టీ మీడియా, జూన్ 23 ,హైదరాబాద్ బ్యూరో :**





గ్రామపంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసినా ఎన్నికలు జరపట్లేదంటూ ఆరు పిటిషన్లు దాఖలయ్యాయి. నల్గొండ, నిర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాకు చెందిన ఆరుగురు దాఖలుచేసిన ఆ పిటిషన్లపై జస్టిస్ మాధవిదేవి విచారణ చేపట్టారు. గత డిసెంబర్‌లో జరిగిన విచారణ సందర్భంగా ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని రాష్ట్రప్రభుత్వం చెప్పినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఏడాదిన్నర పంచాయతీలో సరైన పాలన లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వాదించారు. పంచాయతీలకి పాలకవర్గం లేకుండా ఉండొద్దని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని వాదించారు. 60 రోజులు కావాలి: రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గణన అంశాలతో ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి 30రోజుల గడువు కావాలని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం

మిగతా 4లో...

## ఇబ్బందులున్నా మాట నిలబెట్టుకుంటాం

- సీఎం చంద్రబాబు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యం

**టీ మీడియా, జూన్ 23,అమరావతి బ్యూరో :**



ప్రజాలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నామని అన్నారు. అన్ని చేశామని చెప్పట్లేదు కానీ ఊహించిన దాని కన్నా ఎక్కువే చేశామని వెల్లడించారు. మన ప్రయాణం ఎక్కడ నుంచి మొదలైందో విశ్లేషించుకోవాలని దిశానిర్దేశం చేశారు. అప్పులకు వడ్డీ, అసలు కట్టి, సంక్షేమం అందిస్తూ ముందుకు సాగాలంటే అసాధారణంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏడాది కాలంలో 31 పాలసీలు అమల్లోకి తీసుకొచ్చామని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 82 పథకాలను తిరిగి పునరుద్ధరించామని సీఎం తెలిపారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఎన్ని మార్గాలు ఉంటే అన్ని మార్గాలు అన్వేషిస్తున్నామని మిగిలిన సమస్యలను అధిగమించేలా కార్యాచరణ అమలు చేసుకుందామని సూచించారు.

**తెలుగు రాష్ట్రాలు బాగుండాలి**

పోలవరం - బనకచర్ల అనుసంధానం ద్వారా గోదావరి వరద జలాల్ని రెండు తెలుగు రాష్ట్రాలు వాడుకోవచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. గోదావరిలో కలిసే 3వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు ఏపీ, మరో 200 టీఎంసీలు తెలంగాణ వాడుకునేలా వర్కౌట్ చేస్తున్నామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. 3 ఏళ్లలో రాజధాని అమరావతి తొలిదశ పనులు పూర్తి చేసి మళ్లీ ప్రధాని మోదీతోనే ప్రారంభింపచేస్తామని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047: కూటమి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చామని అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ వెళ్తున్నామని సీఎం అన్నారు. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అలానే ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలని తెలిపారు. కొత్త రోడ్లు చేశాం ఇంక పాడైన రోడ్లకు మరమ్మతులు చేశామని వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను మనం లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వివరించారు.

**రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది**

డబల్ ఇంజిన్ సర్కారు ఉంటే ఎలా ఉంటుందో చూపించామని సీఎం తెలిపారు. సీఎం పదవి కొత్తకాదని 4 సార్లు సీఎం అయ్యానని అన్నారు. కాని ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానని వివరించారు. 3 పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలసిరావాలి కోరారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకంపోయిందని 3 రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.

**ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం**

ఇప్పటి వరకూ 9.34 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చంద్రబాబు స్పష్టం చేశారు. వీటి ద్వారా 8.50లక్షల ఉద్యోగాలు వస్తాయని వివరించారు. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధిద్దామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూనే ఆటోడ్రైవర్లను ఆదుకునేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. 4ఏళ్లలో ప్రతీ ఒక్కరికీ సొంత ఇంటి కల సాకారం చేస్తామని వెల్లడించారు. ఎన్నికల హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 5సెంట్లు ఇంటి జాగా వచ్చే 4ఏళ్లలో కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల దాష్టీకం



### అవ్వా తాతలను గెంటేసి.. ఇంటికి తాళం!

**టీ మీడియా, జూన్ 23, సింగరాయకొండ:**

అవసరం ఉన్నా, లేకున్నా రుణం ఇస్తామంటూ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు వెంటపడతారు. ఎలాంటి పత్రాలు లేకున్నా వెంటనే నిమిషాల్లో రుణం మంజూరు చేసేస్తారు. షఉరిటీలు లేకున్నా పర్వాలేదంటారు. తీరా రుణం తీసుకున్న తరువాత ఒక నెల వాయిదా లేటయినా వెంటనే ఇంటి మీద పడిపోతారు. నలుగురిలో పరువు తీసేస్తారు. నానా దుర్భాషలాడుతూ దౌర్జన్యాలకు దిగుతారు. ఇటీవల కాలంలో ప్రైవేటు ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల బెదిరింపులకు తట్టుకోలేక కొంతమంది బాధితులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు కూడా ఉన్నాయి. సాధారణ బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలంటే సవాలక్ష సవాళ్ళు ఎదురవుతుండటంతో ఈజీగా డబ్బులు ఇచ్చే ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల బారిన పడి రుణగ్రహీతలు ఇళ్ళు, ఒళ్ళు గుల్లచేసుకుంటున్నారు. ఇలాంటి ఉదంతమే తాజాగా ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలోని ఎస్టి కాలనీలో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు దౌర్జన్యానికి దిగారు. అప్పు కట్టలేదన్న సాకుతో ఇంట్లోని వారందర్నీ బయటకు పంపి ఇంటికి తాళం వేశారు. ఫైవ్ స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల నిర్వాహకం వెలుగులోకి వచ్చింది. బింగినపల్లి ఎస్టి కాలనీలో ఉంటున్న పొట్లూరి వెంకటరాజా కుటుంబ అవసరాల నిమిత్తం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ దగ్గర ఇల్లు తాకట్టు పెట్టి, 2.50 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నారు. ఫైనాన్స్ వాళ్లకు నెలనెలా డబ్బులు జమ చేస్తూ వచ్చాడు. అయితే తీసుకున్న రూ. 2.50 లక్షల్లో 1.70 లక్షల రూపాయలు మాత్రమే కట్టారంటూ ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు గత కొన్ని రోజులుగా వెంకటరాజా వెంటపడుతున్నారు. నెలనెలా వాయిదాల పద్ధతిలో డబ్బులు కట్టుకుంటూ వస్తున్న సమయంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంత జాప్యం జరిగిందని, త్వరలోనే తీర్చేస్తానని వెంకటరాజా వేడుకున్నాడు. అయితే రికవరీ ఏజెంట్లు వెంకటరాజా మాటలను వినకుండా దౌర్జన్యానికి దిగారు. ఇంట్లోకి వచ్చి కుటుంబ సభ్యులను బయటకు పంపించి ఇంటికి తాళం వేసుకుని వెళ్ళిపోయారు. ఈ మధ్య ఆర్థిక ఇబ్బందుల వలన ఒక్క నెల డబ్బులు కట్టలేదని ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు ఇంటికి తాళం వేయడం అన్యాయమంటూ వెంకటరాజా తల్లిదండ్రులు పొట్లూరి వెంకటేశ్వర్లు, వెంకాయమ్మ వృద్ధ దంపతులు వాపోతున్నారు. ఇంటికి తాళం వేయడంతో దిక్కుతోచని స్థితిలో ఇంటి ముందు కూర్చుని రోదిస్తున్నారు. కుమారుడు హైదరాబాద్‌లో బేల్దారు పని చేసుకుంటూ.. డబ్బులు పంపిస్తూ ఉండేవాడు. ఒక్క నెల డబ్బులు పంపించలేక పోయారేసరికి ఫైవ్‌స్టార్ కంపెనీ రికవరీ ఏజెంట్లు బలవంతంగా ఇంట్లో నుంచి బయటికి నెట్టేసి ఇబ్బందులకు గురి చేశారని గోడు వెళ్ళబోసుకున్నారు. ఇంటికి తాళం వేశారని, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు వేడుకుంటున్నారు.

## లెక్క తేలింది వారికి రేషన్ నిలిపివేత

- క్షేత్రస్థాయి విచారణ పూర్తి

**టి మీడియా, జూన్ 23,హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్ కార్డులకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ పూర్తయింది గత ఆరు నెలల్లో రేషన్ తీసుకోని వారి వివరాలను అధికారులు పరిశీలించారు. ఈ మేరకు రేషన్ ?కార్డు లబ్ధిదారుల్లో 76,842 మంది అనర్హులుగా లెక్క తేలింది. ఈ వివరాలను సివిల్? సప్లైయ్? డిపార్ట్?మెంట్? జిల్లాల వారీగా కలెక్టర్లకు పంపించింది. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల లిస్ట్? నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. ఇక నుంచి వారికి రేషన్ కోటా నిలిపి వేయనున్నట్లుగా పౌర సరఫరాల శాఖవర్గాలు వెల్లడించాయి. అనుమానాస్పద రేషన్ కార్డులపై : రేషన్? కార్డు లబ్ధిదారులకు ఫ్రీగా సన్న బియ్యం ఇస్తున్నప్పటికీ చాలా మంది తీసుకోవడం లేదు. ఇలా కనీసం గత 6 నెలలుగా రేషన్ తీసుకోని వారిని అనుమానాస్పద రేషన్ లబ్ధిదారులుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, వారి వివరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. పౌర సరఫరాల శాఖ ఈ వివరాల్ని జిల్లా కలెక్టర్లకు పంపించి, మండల స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ద్వారా స్థానికంగా సమగ్ర విచారణ జరిపించింది. ఇందులో అర్హులు, అనర్హులను గుర్తించి ఆ వివరాల్ని సివిల్ సప్లైయ్? డిపార్ట్?మెంట్?కు పంపించగా, రేషన్ జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించింది.

**వలసలు, రెండుచోట్ల పేర్లు**

ఇదిలా ఉండగా అనుమానాస్పద లబ్ధిదారుల్లో 60 శాతం మంది అనర్హులుగా తేలారు. ఇందులో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు (మైగ్రేషన్), చనిపోయిన వారు (డెత్?), రెండుచోట్ల రేషన్ కార్డుల్లో పేర్లున్న వారు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా పంపిన రిపోర్టులతో వారి పేర్లను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అనర్హులుగా తేలిన వారు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లో అధికంగా ఉన్నారు.

# వెలుగులోకి 2018 ఎన్నికల ట్యాపింగ్ ఆధారాలు

- టీడీపీ అభ్యర్థి కు చెందిన రూ.70 లక్షలు సీజ్
- మునుగోడు ఉపఎన్నిక సమయంలోనూ



**టీ మీడియా, జూన్ 23 ,హైదరాబాద్ బ్యూరో:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2018 ఎన్నికల వేళ ఫోన్? ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్‌కు ఆధారాలు లభించాయి. ప్రణీత్‌రావు నుంచి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుకు ట్యాపింగ్ సమాచారం వెళ్లినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే 2018 ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి టీడీపీ తరఫున పోటీ చేసిన భవ్య ఆనంద్ ప్రసాద్ డబ్బులు సీజ్ చేసినట్లు సమాచారం. ప్యారడైజ్ వద్ద భవ్య ఆనంద్ ప్రసాద్‌కు చెందిన రూ.70 లక్షలను టాస్క్‌ఫోర్స్ సీజ్ చేసింది.దుబ్బాక, మునుగోడు ఉపఎన్నికల్లో : దుబ్బాక ఉపఎన్నికల సమయంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్? బృందం గుర్తించింది. ప్రస్తుత మెదక్? ఎంపీ రఘునందన్‌రావు బంధువులకు చెందిన రూ.కోటిని బేగంపేట పరిధిలో రాధాకిషన్‌రావు, బృందం, టాస్క్‌ఫోర్స్ సీజ్ చేసింది. మునుగోడు ఉపఎన్నిక సమయంలోనూ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సమాచారం అందుతోంది. స్పెషల్? ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్? ఐజీ ప్రభాకర్‌రావు ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ టీమ్ రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి ద్వారా గాంధీనగర్ పీఎస్ పరిధిలో రెక్కీ నిర్వహించారు. నల్గొండలోని కాంగ్రెస్ నేతల అనుచరులు, సహచరుల నుంచి రూ.3.50 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.సిట్? ముందుకు 5 సార్లు వచ్చిన ప్రభాకర్? రావు : మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు దాదాపు తుదిదశకు చేరుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆ కేసులో ఇప్పటివరకు నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన సిట్, ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావును విడతల వారీగా విచారిస్తోంది. ఇప్పటివరకి ఐదుసార్లు సిట్ విచారణకి ప్రభాకర్ రావు హాజరుకాగా, సేకరించిన ఆధారాలు ముందుంచి వివరాలు రాబట్టింది. వాటితో పాటు బాధితులిచ్చిన వాగ్మూలం, ప్రణీత్‌రావు నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ప్రభాకర్ రావును సుదీర్ఘంగా విచారించారు.మాజీ సీఎస్ కోసం నిరీక్షణ : ప్రభాకర్ రావు వాంగ్మూలం ఆధారంగా అప్పటి ఉన్నతాధికారులు సహా రివ్యూకమిటి సభ్యుల స్టేట్‌మెంట్లను సిట్ రికార్డ్ చేసింది. అప్పటి జీఏడీ కార్యదర్శి, న్యాయశాఖ సెక్రటరీ స్టేట్‌మెంట్‌లను రికార్ట్ చేశారు. విదేశాల్లో ఉన్న మాజీ సీఎస్ శాంతికుమారి వచ్చిన తర్వాత అమె వాంగ్మూలాన్ని సిట్ నమోదు చేయనుంది. అంతకు ముందు అప్పటి హోంశాఖ కార్యదర్శి జితేందర్, అప్పటి ఇంటిలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్ నుంచి లిఖిత పూర్వక వాంగ్మూలాన్ని సిట్ తీసుకుంది. జీఏడీ, లా కార్యదర్శులు ఇచ్చి స్టేట్‌మెంట్‌లో ప్రభాకర్‌రావు, తమను తప్పుదోవ పట్టించాడని పేర్కొనట్లు తెలిసింది. ట్యాపింగ్ కేసులో తన స్టేట్‌మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కి సిట్ అధికారులు సమాచారమిచ్చారు. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా విచారణకు హాజరు కాలేదు. మంగళవారం ఉదయం 11గంటలకు విచారణకు హాజరవుతానని ఆయన సమాచారం ఇచ్చారు. బీజేపీ నేత గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి కూడా సిట్ ఎదుట తన వాగ్మూలం ఇవ్వనున్నారు.

# ఆగిపోయే శ్వాసకు రక్తదానంతో ఊపిరి పోద్దాం

- అంకుర సీఈఓ డా. ఉన్నం కృష్ణ ప్రసాద్, హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా. సిహెచ్ రాకేష్





**టీ మీడియా, జూన్ 23,ఖమ్మం:**
రక్తదానం చేసి ఆగిపోయే శ్వాసకు ఊపిరి పోద్దామని ప్రాణాన్ని నిలబెట్టే రక్త దానం కన్నా గొప్పది మరొకటి లేదని అంకుర హాస్పిటల్ సీఈవో డా. కృష్ణ ప్రసాద్ ఉన్నం అంకుర హాస్పిటల్స్ ఖమ్మం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ అన్నారు. సోమవారం ఖమ్మం లోని అంకుర హాస్పిటల్స్ లో హైదరాబాదులోని ఆయు ఫౌండేషన్ మరియు ఖమ్మంలోని విజయ శ్రీ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ఖమ్మంలో అంకుర హాస్పిటల్స్ లో మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు. ఆయు పౌండేషన్ ఆధ్వర్యంలో అంకుర హాస్పిటల్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి యువత భారీ సంఖ్యలో స్పందించి తమ సేవాభావాన్ని చాటుకుని రక్తదానం చేశారు. అంకుర హాస్పిటల్ సీఈవో కృష్ణ ప్రసాద్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ మాట్లాడుతూ... రక్తదానం పుణ్య కర్మ, ప్రతి చుక్కకు ప్రాణం పోసే శక్తి ఉందని వారు తెలిపారు. అంకుర హాస్పిటల్స్ లో అత్యధిక వైద్య సేవలతో పాటు సేవా భావంతో కూడిన రక్తదాన శిబిరం లాంటి విలువైన సేవ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్తం అవసరం ఉన్నవారిని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు.

### రక్తదాన శిబిరానికి యువత నుండి సందన

సోమవారం ఆయు పౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం అంకుర హాస్పిటల్స్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత నుండి మంచి స్పందన లభించింది. పలు ప్రాంతాలకు చెందిన యువత స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. అంకుర హాస్పిటల్స్ నిర్వహించే ప్రతి ప్రజా ప్రయోజన కార్యక్రమంలో తాము భాగస్వాము లమై కలిసి పనిచేస్తామని యువత తెలిపారు. హైదరాబాద్ ఆయు పౌండేషన్ ఆధ్వర్యంలో అంకుర హాస్పిటల్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అంకుర హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ జోత్స్న, డాక్టర్ సింధు, డాక్టర్ అపర్ణ, డాక్టర్ కల్పన, డాక్టర్ జాకీర్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ శ్వేత, అంకుర హాస్పిటల్స్ మేనేజర్ కందిమళ్ల రామారావు, నాగండ్ల అన్వేష్, యువం పౌండేషన్ ప్రధాన కార్యదర్శి కుక్కల రాజా, యువం పౌండేషన్ బాధ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డిఎస్పి వి రవీందర్ రెడ్డి

**టి మీడియా, జూన్ 23, పినపాక ప్రతినిధి:**
విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వంగ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ను 20 జూన్ నుండి 26 జూన్ వరకు నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం సమితి సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మణుగూరుడి.ఎస్.పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని వారి భవిష్యత్తును మార్గ నిర్దేశం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు, ఎస్సై ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించడంలో జాప్యం

- డిఈవో అబ్దుల్ గనికి వినతిపత్రం

**టీ మీడియా, జూన్ 23, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న కేజీబీవీ సిబ్బందికి ,2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన ఎస్ . రవి ప్రసాద్ గౌడ్,డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం డిఇఓ అబ్దుల్ ఘనికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వము నిధులు మంజూరు చేసినప్పటికీ జిల్లా కార్యాలయంలో జరుగుతున్న జాప్యం కారణంగా వేతనాలు చెల్లించడంవలో జరుగు తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సర్దు బాటులో సీనియర్, జూనియర్ నిబంధనలను పాటించాలని వారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేష్, టి.తిమ్మప్ప పాల్గొన్నారు.



## అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టి తవ్వకాలు

- పేరు ఒకరిది,ఊరొకరిది రీతిలో పర్మిషన్

**టీ మీడియా, జూన్ 23, సింగరేణి ( కారేపల్లి):**
సింగరేణి మండల కేంద్రంలో ఇరిగేషన్ అధికారుల అనుసన్నల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేకుండా పోతుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామంలో గల కమ్మలకుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతూ అందిన కాడికి దండుకుంటున్న భూభకాసురులకు ఇరిగేషన్ అధికారులు కొమ్ముకాస్తున్న వైనం మండలంలో నెలకొంది.మండలంలో జరుగుతున్న అక్రమ తవ్వకాల గురించి ఇరిగేషన్ అధికారికి ఫోన్ చేయగా గ్రామపంచాయతీ వారి తీర్మానం ఉందని గ్రామపంచాయతీకి సంబంధించిన రోడ్లకు మట్టితోలకాలు చేపట్టడానికి డిఈ ఆదేశాల ప్రకారం మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయని తెలపగా. సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ తీసుకోగా గ్రామంలో గల ఒక ప్రజా ప్రతినిధి ఈరోజు ఉదయం ఫోన్ చేసి రోడ్లకి మట్టి తోలకాలు చేపడతామని తెలపడం జరిగిందని, దానికి సంబంధించిన తీర్మానాలు మాత్రం ఎవరికి ఇవ్వలేదని చెప్పడం జరిగింది. గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా గ్రామంలో ఇష్టానుసారంగా అక్రమ మట్టి త్రవ్వకాలు చేపడుతూ అందిన కాడికి దండుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా మట్టి తోలకం చేస్తున్న దళారులకు ఇరిగేషన్ అధికారులు సైతం వత్తాసు పలికిన విధంగా ప్రవర్తించడం పలు అనుమానాలకు రేకెత్తుతున్నాయి. ఇకనైనా జిల్లా నూతన కలెక్టర్, ఇరిగేషన్ డిఈ మండలంలో ఇరిగేషన్ అధికారులకు ,చెరువులలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేస్తున్న దళారులకు ఉన్న సంబంధాలపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండి కొడుతున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..

## ఎసిబి వలలో అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా

**టి మీడియా, జూన్ 23,హైదరాబాద్ బ్యూరో :**




గోల్నాకాఅసిస్టెంట్ ఇంజనీర్ మనీషాబీరూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు) రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బిల్లు ప్రాసెస్ చేసి పైకి పంపించడానికి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేసింది గోల్నాకా అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా. రూ. 5 వేలు అడ్వాన్స్ ఇచ్చి.. మిగతా రూ. 15 ఇచ్చే ముందు ఏసీబీ కి పట్టించారు బాధితులు. లంచం తీసుకుంటూ పట్టుబడిన అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా ను అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు ఏసీబీ అధికారులు.

# గడువు ముగిసిన అమ్ముతున్న ప్రైవేట్ ఆస్పత్రి

- చర్యలు తీసుకోవాలని ఆందోళన






**టీ మీడియా, జూన్ 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నెల రోజుల కిందటే గడువు ముగిసిన మాత్రలను గర్భిణులకు ఇస్తున్నారని ఆదివారం ఓ యువకుడు హాస్పిటల్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే బాధితుడు శ్రీరంగాపూర్ మండలం నాగరాలకు చెందిన గణేష్ కు పెబ్బేరు మండలం సూగూరుకు చెందిన పల్లవితో వివాహం జరిగింది. ప్రస్తుతం అతడి భార్య 8 నెలల గర్భిణి ప్రతి నెలా పెబ్బేరులోని రాఘవేంద్ర ప్రైవేట్ హాస్పిటల్లో చెకప్ చేయిస్తున్నాడు. వారు బలానికి ఐరన్ మాత్రలను వాడమని ఫుడ్ సప్లిమెంట్ కు చెందిన ఫెరింటో క్యాప్సుల్స్ రాసిచ్చారు.అక్కడే ఉన్న ఫార్మసీలో అతడు రెగ్యులర్ గా వారానికి ఒకసారి ఆ మాత్రలను పర్చేజ్ చేస్తున్నాడు. ఆ డాక్టర్ల మీద నమ్మకంతో మ్యాను ఫ్యాక్చరింగ్, గడువు తేదీ చూసుకోకుండా కొన్నాడు. గత వారం కూడా కొనగా ఆ మాత్రల గడువు తేదీ అయిపోయినా కూడా చూసుకోలేదు.ఆదివారం మధ్యాహ్నం అట్టి ఆసుపత్రికి వెళ్లి ఫార్మసీలో ట్యాబ్లెట్స్ కొన్నాడు.వెనకాల గడువు తేదీ చూస్తే మే,2025 కే గడువు అయినట్లు ప్రింట్ అయి ఉంది. డౌట్ వచ్చి సాయంత్రం మళ్లీ కొన్నాడు. అప్పుడు కూడా వాళ్లు కాలం చెల్లిన మందులే ఇచ్చారు. ఇదే విషయమై హాస్పిటల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే వారు ఇవి ఇంకా రెండు నెలలు పని చేస్తాయి అని చెప్పారు. ఇంకొంచెం గట్టిగా ప్రశ్నిస్తే సారు, మేడం లేరు వచ్చాక మాట్లాడుదామని మాట దాట వేస్తున్నట్లు బాధితుడు చెప్పాడు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇలాంటి వాటికి కారణమని అతడు వాపోయాడు. వెంటనే పెబ్బేరు పట్టణంలో ఉన్న అట్టి ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. ఈ విషయమై హాస్పిటల్ యజమాన్యాన్ని ఫోనులో సంప్రదించగా సరైన స్పందన లేదు. జిల్లా డ్రగ్ ఇన్ స్పెక్టర్ రష్మిని వివరణ కోరగా తాను లీవ్లో ఉన్నానని, రెండు, మూడు రోజుల్లో వచ్చి విచారణ చేస్తామని చెప్పారు.



## గాయకుడు సాయిచంద్ విగ్రహ ప్రతిష్టాపన

**టీ మీడియా ,జులై 23, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో ప్రజా గాయకుడు ఉద్యమ నేత యువకుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ దివంగత నేత క్రీస్తుశేషులు వేద సాయిచంద్ విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 29 వ తేదీన అమరచింత పట్టణ కేంద్రంలో జరగనుంది. ఇట్టి కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు. ఇట్టి కార్యక్రమం యొక్క వాల్పోస్టర్ను స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజనీ సాయిచంద్ విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం. రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, గడ్డమీద శ్రీనివాసులు, చెన్నయ్య ప్రతాప్ రెడ్డి, మూలమల్ల వేణు రెడ్డి రియాజ్ అనిల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

- ఒకరికి తీవ్రగాయాలు

**టీ మీడియా, జూన్ 23, సింగరేణి (కారేపల్లి):**
మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలు పాలైన సంఘటన సోమవారం తెల్లవారుజామున మండలం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి చెందిన సయ్యద్ అమీర్(49), భాగ్యనగర్ తండా కు చెందిన గుగులోతు మాంగ్ లు మండల పరిధిలోని మాదారం గ్రామంలో సోమవారం జరిగే సీపీఐ పార్టీ కార్యక్రమం ఏర్పాట్ల కొరకు ఆదివారం రాత్రి ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. ఏర్పాట్లు పూర్తి అయిన తర్వాత తిరుగు ప్రయాణంలో జమాళ్లపల్లి సమీపంలో వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడ్డారు.ఈ ప్రమాదంలో సయ్యద్ అమీర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మాంగు స్పృహ తప్పి రోడ్డు పక్కన పడిపోవడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన మాంగును ఇల్లెందు ఆసుపత్రికి తరలించారు. మృతుడు సయ్యద్ అమీర్ భార్య రెహానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు. చనిపోయిన అమీర్ కు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు.



## అమీర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

- ఎంఎల్ఏ-కే సాంబశివరావు

**టీ మీడియా, జూన్ 23, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లిమండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన చెందిన సిపిఐ నాయకులు ఎస్.కె అమీర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోనమనేని సాంబశివరావు అన్నారు. జమాల్ పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అమీర్ భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. అమీర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.అమీర్ నిబద్ధతగల కార్యకర్తని, క్రమశిక్షణ కలిగి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని ఆయన కొనియాడారు అదేవిధంగా భాగ్యనగర్ తండాకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు మాంగ్ ఇదే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని ఫోన్లో ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకుని భరోసా కల్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ,జిల్లా సహాయ కార్యదర్శి దండిసురేష్ ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, కే సారయ్య ,ఏపూరి లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు నాగయ్య, ఉంగరాల సుధాకర్, పాపినేని సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీనివాసరావు, బట్టు సంగయ్య, రెడ్డి బోయిన రవి ,తదితరులు భౌతిక గాయాన్నిసందర్శించి సంతాపం తెలిపారు.

## నిన్ను చంపేస్తాం

- రఘునందన్ రావుకు బెదిరింపు కాల్



**టీ మీడియా, జూన్ 23 ,మేడ్చల్ :**
బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు రఘునందన్?రావుకు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు.మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి రఘునందన్?రావు హాజరైన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్?రావు పీఏ(పర్సనల్? అసిస్టెంట్) లిఫ్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్‌పై రాష్ట్ర డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేపింది.

## ఉచిత శస్త్ర చికిత్సా శిబిరములు


**టి మీడియా, జూన్ 23,భద్రాచలం:**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కొరకు ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు ఉచిత కంటి శస్త్ర చికిత్సశిబిరములు ఆదివాసీ గిరిజనులు, పేద ప్రజల సంక్షేమం కోసం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలెజి నందు ది.29.06, 2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడుతున్నవని,ఈ ఆరోగ్య శిబిములకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసరు బి.రాహుల్ విడుదల చేస్తూ, వైద్య ఆరోగ్యశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరములలో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన,కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన డా.వి. జయభారతి స్త్రీల వైద్య నిపుణురాలు డా.యం. మధుమోహన్ రెడ్డి- సర్జికల్ ఆంకాలజిస్టు, డా.పి. ప్రజ్ఞ-గైనిక్ ఆంకాలజిస్ట్ నిపుణులైన వైద్యులచే నిర్వహించబతున్నదని మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరములు, అవసరమైన వారికి కేటరాక్ట్ కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడునని, సహకారం అందించిన ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్టు అధికారికి రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎస్. ఎల్. కాంతారావు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి, ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందించబడునని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు,డా. ఆర్.చైతన్య,డిప్యూటి డిఎం %డ% హెచ్ఓ వై.సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి.రాజారెడ్డి, వి. కామేశ్వరరావు, కె. అబ్రహం, గట్టు వెంకటాచారి, నక్కా వెంకన్న యాదవ్, డా.భాను ప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో రైలు దోపిడీని ఛేదించిన పోలీసులు..

- రూ.35.45 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



**టి మీడియా, జూన్ 23,ఇండోర్:**
రైలులో దొంగతనం చేసిన కరుడుగట్టిన గజదొంగను 48 గంటల్లో అరెస్ట్ చేశారు. ఇండోర్-దౌండ్ ఎక్స్‌ప్రెస్ రైలు నెంబర్ 22944లో 35.45 లక్షల రూపాయల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలు, నగదుతో కూడిన హై ప్రొఫైల్ దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్థానిక క్రైమ్ బ్రాంచ్ లు సమన్వయంతో వ్యవహరించి కేవలం 48 గంటల్లోనే దొంగను పట్టుకున్నారు.జూన్ 20న రాత్రి రైలులోని కోచ్ %బా%-2లో దొంగతనం జరిగింది, ఇండోర్ నుంచి తన భర్తతో కలిసి లోనావాలాకు ప్రయాణిస్తున్న 73 ఏళ్ల మహిళ ఉదయం 7:30 గంటల ప్రాంతంలో మేల్కొని చూసేసరికి తన హ్యాండ్‌బ్యాగ్ కనిపించలేదు. బ్యాగ్‌లో డైమండ్ నెక్లెస్, బ్రాస్‌లెట్, బంగారు గొలుసు, ఉంగరాలు, గడియారంతో పాటు 50 వేల రూపాయల నగదు నగదు ఉన్నాయి. ఆమె నిద్రపోతున్నప్పుడు బ్యాగ్‌ను తన దగ్గర ఉంచుకుంది. తెల్లారేసరికి బ్యాగ్ మాయం అయింది. దీంతో వెంటనే ఆమె వెంటనే రైల్వే హెల్ప్‌లైన్ 139కి డయల్ చేసింది. నావాలాలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రైలు ప్రయాణించిన మార్గంలోని ఇండోర్, ఉజ్జయిని, రత్లాం, సూరత్, వాసాయి రోడ్, కళ్యాణ్ స్టేషన్లతో పాటు ఇతర స్టేషన్లలో పోలీసులను అలర్ట్ చేశారు. సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలించారు. కళ్యాణ్ వద్ద దిగుతున్న ఒక అనుమానితుడిని గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది నిందితుడు ముంబైలోని చెంబూర్ నివాసి మహేష్ అరుణ్ ఘాగ్ అలియాస్ విక్కీగా గుర్తించారు. 15 రోజుల క్రితం ఇలాంటి కేసులో బెయిల్‌పై బయటకు వచ్చినట్లు తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితుడి కుటుంబానికి అప్పగించారు. 48 గంటల్లోనే దొంగతనాన్ని ఛేదించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.అయితే రేళ్లలో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే ఆన్-బోర్డ్ సిబ్బందికి లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 139కి కంప్లైంట్ చేయాలని రైల్వే అధికారులు సూచించారు.

# బడికి పోవాలంటే నడకే దిక్కు



- సొంత గ్రామాలకు దూరంగా ఉన్నత పాఠశాలలు

**టీ మీడియా, జూన్ 23,నెల్లూరు :**
అందరూ బస్సుల్లో వెళ్తుంటే వారు ఆటోల్లో ప్రమాదకరంగా వెళ్తున్నారు. తోటి విద్యార్థులు వ్యాన్లలో పోతుంటే వారికి కాలి నడకే దిక్కు. ఇదీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలల పరిస్థితి. సొంత గ్రామాలకు దూరంగా ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిని చేరుకోవడానికి బస్సులు లేవు. కొన్నిచోట్ల ఉన్నప్పటికీ అవి సమయానికి రావు. దీంతో నిత్యం విద్యాలయాలకు వెళ్లేందుకు పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. ఈ సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదు.

**నడిచి రావాల్సిందే**
నెల్లూరు జిల్లా కావలి మండలంలోని సర్వాయపాలెం ఉన్నత పాఠశాలకు విద్యార్థులు సుదూరం నుంచి నడిచి వస్తున్నారు. ఆనెమడుగు, బైనేటివారిపాలెం, కట్టకిందపాలెం, తాగేటిపాలెం, అల్లిగుంటపాలెం, దిన్నెపాలెం, మాతినవారిపాలెం, మొండిదిన్నెపాలెం, మోర్లవారిపాలెం నుంచి విద్యార్థులు కాలినడకన వస్తున్నారు. స్థోమత ఉన్న వారు సైకిళ్లు, ఆటోల్లో వచ్చి పోతున్నారు. 315 మంది వరకు ఉన్న ఆ పాఠశాలలో 50 మంది మాత్రమే సర్వాయపాలెం వారు. మిగిలిన వారు ఇతర ఊర్ల నుంచి వస్తున్న వారే. రోజూ నాలుగైదు కి.మీ చిన్నారులు పాదయాత్ర చేస్తున్నారు.

**అవస్థలు తప్పవు**
దగదర్తి మండలంలోని కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలకు తురిమెర్ల, రెడ్డి పాలెం, చెన్నూరు, రంగసముద్రం, మారెళ్లపాడు తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. బస్సు వసతి లేక వీరు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దుండిగంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులదీ ఇదే పరిస్థితి. దీనికి మనుబోలుపాడు, బోడగుడిపాడు, రంగసముద్రం, కాట్రాయపాడు, ధర్మవరం గ్రామాల నుంచి బాలలు వస్తుంటారు.ప్రమాదకరంగా: వరికుంటపాడు మండలంలోని విరువూరు ఉన్నత పాఠశాలకు గొల్లపల్లి, మహమ్మదాపురం, యర్రంరెడ్డిపల్లె నుంచి నిత్యం ఆటోల్లో పాఠశాలకు వస్తున్నారు. నార్తుకొండాయపాలెం, పెద్దిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలకు నార్తుకృష్ణంరాజుపల్లె, పాములూరుపల్లె, తొడుగుపల్లె, తోటలచెరువుపల్లె వారికి ఆటోలే దిక్కయ్యాయి. జడదేవి, వరికుంటపాడు, తూర్పురొంపిదొడ్ల, తిమ్మారెడ్డిపల్లె పాఠశాలలకు వేంపాడు, దక్కనూరు, టి.కొండారెడ్డిపల్లె, తూర్పుచెన్నంపల్లె, గువ్వాడి, కాంచెరువు, తూర్పుబోయమడుగుల గ్రామాల నుంచి కష్టంగా వస్తున్నారు. వీరంతా ఆటోల్లో వస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**ఆటోలే శరణ్యం**
గుడ్లూరు మండలంలో రాజుపాలెం, ఆర్.సి.అగ్రహారం, అమ్మవారిపాలెం పంచాయతీలకు బస్సు సౌకర్యం లేదు. ఆయా పంచాయతీల్లోని 8, 9, 10 విద్యార్థులు ప్రతిరోజూ గుడ్లూరు హైస్కూల్‌కు రావాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ విద్యార్థులు గుడ్లూరులోని ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాలకు రావాలి. నిత్యం ఆయా గ్రామాల నుంచి 50 మంది వరకు ఆటోల్లో రాకపోకలు చేయాల్సి వస్తోంది. కందుకూరు మండలంలోని కోవూరు, పందలపాడు, నరిశెట్టివారిపాలెం పంచాయతీల పిల్లలు ఆటోలు, ఇతర వాహనాల్లో రాకపోకలు చేస్తున్నారు.



## అభివృద్ధి పనులకు100 రోజుల కార్యాచరణ

**టి మీడియా, జూన్ 23,అశ్వారావుపేట:**
అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇటీవల 15 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికై 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రోజు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న డ్రైనేజీలు శుభ్రపరిచే పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.స్థానిక అధికారులు కార్మికులతో మాట్లాడి పనుల ప్రగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుధ్యం, మురుగు కాలువలు, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, అంతర్గత రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు నిలువరించుటకు ముందుగా పరిసరాల పరిశుభ్రత కోసం డ్రైనేజీలు శుభ్రం చేయించి, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన అన్ని పనులను 100 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టామని పేర్కొన్నారు.



## ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు

- కళా రత్న పురస్కారాల ప్రధాన ఉత్సవం

**టీ మీడియా,జూన్ 23,గోదావరిఖని :**
ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెయిన్ చౌరస్తాలోని సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్ లో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలను నిర్వహించినారు.యక్షగాన కళాకారులు బొత్త భూమయ్యకు,మానవ వికాస వేదిక కళామండలి గాయకులు దాసరి రామస్వామి కి కళారత్న పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించినారు.కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ... = ఫ్రాన్స్ లో జాక్ లాంగ్ అనే సాంస్కృతిక శాఖ మంత్రి ఈ వేడుకలను నిర్వహించారు అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్,సలహాదారులు కాసిపాక రాజమౌళి, ఉపాధ్యక్షులు సోగాల వెంకటి,వ్యవస్థాపక సభ్యులు రేణిగుంట్ల రాజమౌళి,రిజిస్ట్రేషన్ కమిటీ మెంబర్ మ్యాజిక్ రాజా,చంద్రపాల్ బీరుక లక్ష్మణ్,మేకప్ అంజిబాబు, ఎల్వి రావు, అట్ల జగ్గయ్య, కొత్వాల్ రాజయ్య, ధను సింగ్, జూల మోహన్,మొదలగు వారు పాల్గొన్నారు. నాగుల శ్రీనివాస్,పరమాత్మ రాంబాబు,రాణి, అంజలి, మాధవి, రామస్వామి, భీమా చారి, నూకల మొండి, గీతాలను ఆలపించినారు.



## ఎమ్మెల్యేను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు

**టీ మీడియా ,జూన్ 23 ,వరంగల్ బ్యూరో:**
వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలవనైనది. కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నియోజవర్గ అధ్యక్షులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ సేవ దళ్ జిల్లా నాయకులు పాల్గొనైనది.

## బనకచర్లపై మంత్రుల కమిటీ

(మొదటిపేజీ తరువాయి...)
కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు. సంగారెడ్డి-చౌటుప్పల్ వరకు ఆర్ ఆర్ ఆర్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. గోబెల్స్ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. బనకచర్లపై తెలంగాణ వాటాలో ఉన్న ఒక్క చుక్కను కూడా వదులుకోమని, ఎంతవరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్లకు గత ప్రభుత్వంలో పునాది వేశారని, వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు.జూలై మొదటి వారంలో బనకచర్లపై ప్రజాప్రతినిధులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ ను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తామన్నారు. బనకచర్లపై హైలెవల్ అధికారుల కమిటీ చర్చచేయాలనినిర్ణయంతీసుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని కమిషన్ కు అందిస్తామన్నారు.నాటి కేబినెట్ తో పాటు, సబ్ కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ కు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నెల 30వ తేదీ వరకు కమిషన్ కు వివరాలు అందిస్తామన్నారు. స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 2047 రైజింగ్ తెలంగాణ విజన్ కు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందన్నారు. ప్రతి నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## పంచాయతీ ఎన్నికలపై తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి...)
వెలువర్చిన తర్వాత ఎన్నికలు జరిపేందుకు 60రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.మీరేం చేస్తున్నారు : దీనిపై జోక్యం చేసుకున్న కోర్టు ఏడాదిన్నరగా ఎన్నికలు జరపకుండా ఏం చేస్తున్నట్లు ప్రశ్నించింది. ప్రభుత్వం ఆలస్యం చేస్తే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. పోలింగ్ కేంద్రాలు, భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వ సహకారం అవసరమని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. ఇరువైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# అస్తవ్యస్తంగా అభివృద్ధి పనులు

- • గుత్తే దార్ల ఇష్టానుసారం
- అధికారుల పర్యవేక్షణ కరువు

**నిరసన తెలిపిన కాలనీ వాసులు**

**టి మీడియా, జూన్ 23,వనపర్తి బ్యూరో**
ఏదైనా నిర్మాణ పని చేపట్టాలంటే సంబంధిత పర్యవేక్షణ చేపట్టే ఇంజినీరింగ్ అధికారులు దగ్గరుండి చేయించాల్సిందిపోయి, పనులు జరుగుతున్నప్పుడు అటువైపు వెళ్లకుండా, కేవలం పనులు అయ్యాక కొలతలు స్వీకరించేందుకు తమ సహాయకులను పంపిస్తున్నారు.రికార్డులు చేస్తున్న తరుణంలో పనుల్లో నాణ్యతకు పూర్తిగా తిలోదకాలు ఇవ్వబడుతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేపడుతున్న పనులు పది కాలాలపాటు ఉండాల్సిందిపోయి రెండు మూడు సంవత్సరాలకే దెబ్బతింటున్నాయి. రెండు నెలలకే వాటి నాణ్యతా లోపం బయటకు వస్తున్నది.వనపర్తి పట్టణంలోని ఆయా వార్డుల్లో చేపడుతున్న సీసి రోడ్లు, డ్రైనేజీల పనులను సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదార్లు ఇష్టాసారంగా చేపడుతున్నారని సోమవారం ఆయా వార్డుల కాలానివాసులు నిరసన తెలిపారు.



**ఇష్టానుసారంగా పనులు**
%వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 33వార్డుల్లో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీయూఎఫ్ డిసి)నిధుల నుంచి సెప్టెంబర్ 2023లో ప్రభుత్వం రూ. 50కోట్ల నిధులు విడుదల చేసింది.ఆయా కాలనిలో కోట్ల వ్యయంతో చేపట్టే సీసి రోడ్లు, డ్రైనేజిల నాణ్యత తేలిపోతుంది. పనుల దక్కించుకున్న గుత్తేదార్లు ఇస్టాను సారంగా పనులు చేపట్టడం వల్ల పది కాలాలపాటు మన్నికగా ఉండాలి కానీ.. ఏడాది రెండేళ్లు తిరక్కు%శీ%డానే అధ్వానంగా మారిపోయే అవకాశం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల గుత్తేదార్లు ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంలో ఇసుకకు బదులుగా పిండి వంటి డస్ట్ వాడుతున్నట్లు పేర్కొంటున్నారు.డస్ట్‌ను వాడడంతో రోడ్డు నిర్మాణంలో నాణ్యత దెబ్బతింటున్నది. అధికారుల పర్యవేక్షణ లేదంటూ స్వయంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్. ఉంగ్లం తిరుమల్ స్వయంగా సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం చూసేందుకు రాకపోవడం గమనార్హం.

**పర్సంటేజీలు అందితే చాలు..**
సర్కారు నిధులతో పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత పర్యవేక్షణ చేసే ఇంజినీరింగ్ అధికారులు అక్కడ ఉండి పని నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఏ పని ఎలా చేయాలనేది పూర్తిస్థాయిలో సదరు కాంట్రాక్టర్‌కు తెలియజేయాలి.వారి సూచనల మేరకు పనులు జరగాలి. కానీ వారు పని జరిగే ప్రదేశం వైపు వెళ్లడం లేదనే విమర్శలున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టే సమయంలో ఇంజినీరింగ్ అధికారులు కనీసం తొంగి చూడకుండా, పని పూర్తయిన తర్వాత ఎంబీ రికార్డు రాసేందుకు కేవలం కొలతలు తీసుకోవడానికి వెళు తున్నారనే విమర్శలు బాహాటంగానే ఉన్నాయి. తమకు అందే పర్సంటేజీలు సక్రమంగా వస్తే చాలు.. పనులెలా ఉంటే తమకెందుకులే అనే విధంగా అధికారుల తీరు ఉంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టి పనులు నాణ్యతగా జరిగేలా చూడాలని, పనులను స్వయంగా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత ఏఈ. మేఘనాథ్ కు వివరణ కోరేందుకు ఫోన్ చేయగా%ా% ఫోన్ లో అందుబాటులోకి రాలేదు.

**నిరసన తెలిపిన మాజీ కౌన్సిలర్**
గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన రూ. 50 కోట్ల నిధులతో కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు, మురుగు కాలువల నిర్మాణ పనుల్లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని మాజి మున్సిపల్ కౌన్సిలర్. ఉంగ్లం తిరుమల్, కాలనీవాసులు సోమవారం నిరసన తెలిపారు.వనపర్తి పట్టణంలోని 33, 23,24 వార్డుల్లో సిసి రోడ్డు నిర్మాణం చేసిన వెంటనే వాహనాలు తిరగకుండా అడ్డంగా భారీ గేట్స్ కట్టమని కాంట్రాక్టర్, అధికారులకు అనేకమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు.సీసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు అడ్డంగా ఏమీ వేయకపోవడంతో రోడ్డుపై వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు తిరుగుతుండటంతో రోడ్డు త్వరగా శిథిలావస్థకు వెళుతుందని చెప్పిన అధికారులు పట్టించుకోలేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు రోడ్డు నిర్మాణం చేయడం పట్ల కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం అవుతుందని సోమవారం కాలనిలో నిర్మాణ పనులు జరుగుతున్న దగ్గర నిరసన తెలుపుతూ మునిసిపల్ కమిషనర్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశారు.వెంటనే సైట్ ఇన్స్పెక్టర్ శేఖర్ ని పంపించి ట్రాక్టర్ ద్వారా మట్టి కుప్పలను అడ్డంగా ఏర్పాటు చేయడంతో నిర్మాణ పనులను కొనసాగాయని తెలిపారు.



## నీలాకాశాన్ని తలపిస్తున్న జలపాతాలు

**తెలంగాణలో 120పైగా కనువిందు**
**వందల అడుగులతో జాలువారు ఆకట్టుకుంటూ**

**టీ మీడియా, జూన్ 23 ,హైదరాబాద్ బ్యూరో:**
వర్షాకాలం ప్రారంభమైంది. చల్లదనం కోసం ఇన్నాళ్లూ హిల్ స్టేషన్ల బాటపట్టిన పర్యాటకులను ఇప్పుడు జలపాతాలు ఆకర్షిస్తున్నాయి. గతంలోనైతే బాగా తెలిసిన కుంటాల, బోగతా, గాయత్రి, పొచ్చెర వంటి వాటికి వెళ్లేవారు. ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. కొన్నాళ్ల క్రితం వరకు తెలిసింది పాలనురుగులా జాలువారే జలపాతాల గురించే, కానీ కొంతకాలంగా నీలి రంగు నీళ్లతో ఆహా అనిపించే జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. వీటిని అన్వేషకులు వెలుగులోకి తెస్తున్నారు. వర్షాకాలం మొదలుకాగానే అడవుల బాట పడుతున్నారు. స్థానికుల సాయంతో అంతర్రాష్ట్ర సరిహద్దులు, కీకారణ్యాల్లోకి సాహసాలు చేస్తూ ప్రయాణాలు చేస్తున్నారు. సరికొత్త జలపాతాలను గుర్తించి, వాటికి ప్రాచుర్యం కల్పిస్తున్నారు.

**వారే ఎక్కువ**
కొత్త జలపాతాల సమాచారం తెలుసుకోవడం ఒక ఎత్తయితే అక్కడికి వెళ్లిరావడం మరో ఎత్తు. కొన్నిచోట్ల అడుగు తీసి అడుగేయడమూ కష్టమే. కొద్దిదూరంలో ఎవరున్నారో తెలియనంత చిక్కటి అటవీప్రాంతం. ఇలా అనేక ప్రతికూలతలను దాటి జలపాతాలకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో రోజంతా, ఒక్కోసారి రెండు రోజుల పాటు అడవిలోనే గడపాల్సి వస్తోంది. కొండలు, జలపాతాల్ని ఎక్కిదిగేందుకు వీలుగా రక్షణ పరికరాలు, ఆహారం వెంట తీసుకెళు తున్నారు. ఈ అన్వేషకులు ఒంటరిగా కాకుండా ముగ్గురు, నలుగురు కలిసి బృందంగా వెళ్తున్నారు. యువ ప్రకృతి పర్యాటక నిపుణులు, వైల్డ్‌లైఫ్, పురావస్తు పరిశోధకులు ఈ బృందాల్లో ఉండి జలపాతాలను వెళ్తున్నారు.

**స్థానికుల సాయంతో**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 120పైగా జలపాతాలు ఉన్నాయి. గతంలో అందరికీ తెలిసినవి మూడు, నాలుగు పదులే. మిగతావాటిని జలపాతాల అన్వేషకులే వెలుగులోకి తీసుకొచ్చారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణలో జలపాతాలు ప్రస్తుతం ఆదరణ పొందుతున్నాయి. ప్రకృతి పర్యాటకుల్ని నీలి రంగు జలపాతాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. జలపాతాల్లో సింహభాగం అటవీ ప్రాంతాలు, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నాయి. కొన్నిచోట్ల వాటి అందాల్ని వీక్షించేందుకు వెళ్లడానికి అటవీ, పోలీసు శాఖల అనుమతులు అవసరం. వరదల తీవ్రత, ప్రమాదాలు, మావోయిస్టుల సంచారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పోలీసులు, అటవీ అధికారులు అనుమతి ఇస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో రాకపోకలపై నిషేధం విధిస్తున్నారు.

**ఒంటిమామిడిలొద్ది**
ఇక్కడికి చేరుకోవాలంటే అడవిలో రానూపోనూ 16 కి.మీ. ప్రయాణించాలి. ఈ జలపాతాన్ని ఏనుగులొద్ది అని కూడా అంటారు. ములుగు జిల్లా వెంకటాపురం సమీపంలోని వీరభద్రవరం మీదుగా చాలా సాహసంతో కూడిన ప్రయాణం చేయాలి. కొంతదూరం ట్రాక్టరుపై ప్రయాణించాలి. ఆ తర్వాత నడకమార్గం. పర్యాటకులు ఒక రోజుకు సరిపడా ఆహారం తీసుకుని వెళ్తుంటారు. ఇక్కడికి దగ్గరలోనే తపాలలొద్ది జలపాతం ఉంది. ఇక్కడ 'వి' ఆకారంలో జలధారలు కనువిందు చేస్తాయి. శాంతిభద్రతలపరంగా సున్నితమైన ప్రాంతం. పోలీసులు, అటవీ అధికారుల అనుమతులతో వెళ్లివస్తుంటారు.

**ఖండాల**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి 20 కి.మీ. దూరంలో ఉంటుంది. నీలి ఆకుపచ్చ రంగులో కనువిందు చేస్తుంది. కుమురం భీం జిల్లాలోని కెరమెరి అడవుల్లో జోడేఘాట్ జలపాతం చిన్నపాయలాగా మొదలై.. ఆ తర్వాత చాలా ఎత్తులోంచి కిందికి జాలువారుతుంది.

**సప్త గుండాల**
ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ మండలం పిట్టగూడ, లింగాపూర్ మండల కేంద్రం నుంచి దాదాపు 3 దూరంలో సప్తగుండాల(మిట్టె) జలపాతం ఉంది. 7 గుండాల నుంచి జాలువారే ఈ జలపాతాన్ని చూడటానికి పర్యాటకులు భారీగా వస్తున్నారు.

**కొంగాళ**
ములుగు జిల్లాలో బొగత జలపాతానికి సమీపంలోనే ఉంది. ఇది మిగతా జలపాతాలకు భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ల్యాండ్‌స్కేప్ చాలా అందంగా ఉంటుంది. 50 అడుగుల ఎత్తులోంచి జాలువారే నీలి రంగు నీళ్లు కనువిందు చేస్తాయి. భారీ వర్షాల సమయంలో ఉద్ధృతంగా ఉండే వాగును దాటి వెళ్లాల్సి ఉంటుంది.

**తిర్యాణి జలపాతం**
కుమురం భీం జిల్లాలోని తిర్యాణి మండలంలో మూడు జలపాతాలు-గుండాల, ఉల్లిపిట్ట, చింతమాదర ఉన్నాయి. గుండాల జలపాతంలో 50 అడుగుల ఎత్తులోంచి నీలి రంగు నీళ్లు కిందికి జాలువారుతుంటాయి. తిర్యాణి నుంచి 15 కి.మీ. దూరం. ఇక్కడికి రాకపోకలపై ఎలాంటి నియంత్రణలు లేవు.

**గుండం జలపాతం**
సాధారణంగా జలపాతాలు వర్షాకాలంలోనే కనువిందు చేస్తాయి. తర్వాత అక్కడ నీళ్లుండవు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుండం జలపాతంలో మాత్రం సంవత్సరం పొడవునా నీళ్లుంటాయి. స్విమ్మింగ్‌పూల్ మాదిరి ఉంటుంది. అరుణాచలపురం గ్రామానికి కి.మీ. దూరం. అనుమతులు అవసరం లేకుండా నేరుగా వెళ్లిరావచ్చు.మాసినిలొద్ది జలపాతం : ములుగు జిల్లా వాజేడు మండలంలో దట్టమైన అడవి, గుట్టలు, కాలువల్లోంచి రెండు కి.మీ. నడిస్తే అక్కడకు చేరుకోవచ్చు. ఇక్కడ దాదాపు 20 మీటర్ల ఎత్తు కొండపై నుంచి నీలి రంగు నీళ్లు సన్నధారలా జాలువారే దృశ్యం చూడటానికి ఎంత అద్భుతంగా ఉంటుందో. కింద ఆ నీళ్లు సహజసిద్ధమైన స్విమ్మింగ్ పూల్‌ను తలపిస్తాయి. నీళ్లు స్వచ్ఛంగా





కనిపిస్తాయి. దూలపురం సమీపంలో ఉన్న ఈ జలపాతానికి గ్రామస్థుల సహకారంతో వెళ్లిరావచ్చు. లేదంటే దారితప్పే ప్రమాదం ఉంది.

**క్రిసెంట్ జలపాతం**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాకలో ఉన్న క్రిసెంట్ (ముత్తారం) జలపాతం చాలా ఎత్తులో ఉంటుంది. ఆరేడు వందల అడుగుల ఎత్తు చంద్రవంక ఆకారం ఓ అంచు నుంచి జారిపడే జలధార ఎంతో అందంగా అందరిని ఆకర్షిస్తు. కానీ ఇక్కడకు చేరుకోవడం అంత సులభమేమీ కాదు. మధ్యలో వాగును దాటి వెళ్లాల్సి ఉంటుంది.ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లో నీలి రంగు జలపాతాలు అనేకంగా ఉన్నాయని హనుమకొండ వైల్డ్?లైఫ్? నిపుణుడు నాగేశ్వర రావు తెలిపారు. వారి బృందంలో నలుగురున్నారని తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో జలపాతాల్ని అన్వేషిస్తుంటామని వివరించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోనే ఎనిమిది గుర్తించామన్నా ఆయన ప్రదేశాలను గుర్తించడానికి స్థానికుల్ని వెంట తీసుకెళ్తామన్నారు. అటవీ అధికారులు, పోలీసుల అనుమతులనూ తీసుకుంటామని కానీ మందుపాతరల భయమూ ఉంటుందని తెలిపారు.

**గుట్టల్లో విశేషంగా ఆకట్టుకుంటూ**
దట్టమైన అడవుల్లోని జలపాతాల్ని అన్వేషిస్తూ ప్రాచుర్యం కల్పిస్తున్నామని వరంగల్? పురావస్తు పరిశోధకుడు అరవింద్? ఆర్య తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని ఏడు బావుల జలపాతం, పెద్దపల్లి జిల్లాలోని పాండవుల లొంక, ఖమ్మం జిల్లాలో మణుగూరు సమీపంలోని రథం గుట్ట లాంటివి విశేషంగా ఆకర్షిస్తున్నాయని యువ పరిశోధకుడు వివరించారు.